RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి89 పేజీలు 04 శుక్రవారం12 సెప్టెంబర్ 2025







# తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు

మన సాక్షి గొంతుక డెస్క్ పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టులపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేకు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనను వివరించారు. అదే విధంగా రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను వివరించారు. శంషాబాద్ నుంచి చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్ కోసం కొత్తగా రైల్వే కనెక్టివిటీ అంశాన్నీ పరిశీలించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్ తో పోలిస్తే కొత్త లైన్ తో దూరం కూడా తగ్గుతుంది. వీటన్నింటి పై నిర్దిష్ట ప్రణాళికలతో, కేంద్రంతో సమన్వయంతో ముందుకు వెళ్దామని సూచించారు.

# నాకొడుకు వైఎస్ఆర్ వారసుడు

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్ షర్మిల తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి రాజకీయ భవిష్యత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'వైఎస్ రాజారెడ్డి ఇంకా రాజకీయాల్లో అడుగే పెట్టలేదు.పెట్టక ముందే వైసిపి ఇంతలా రియాక్ట్ అవుతుంది అంటే ఇది భయమా ? బెదురా ? వాళ్ళకే తెలియాలి'అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రాజారెడ్డి అని నా కొడుకుకి నామకరణం చేసింది స్వయంగా నాతండ్రి వైయస్సార్ వైసిపి సైతాన్ సైన్యం ఎంత అరిచి గోల పెట్టినా నా కొడుకు వైఎస్ రాజారెడ్డి నే. ఎన్ని కుక్కలు మొరిగినా దీన్ని మార్చలేరు. నాకొడుకు రాజశేఖర్ రెడ్డి వారసుడు'అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పష్టం చేశారు

# రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు



మన సాక్షి గొంతుక డెస్క్ ఈనెల 15వ తేదీన మరో 9 జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజాగా ప్రకటన చేశారు.తీసుకున్న కార్డులో ఏమైనా తప్పులు ఉంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

# ఇళ్లపై 50 లక్షల సౌర విద్యుత్తు వ్యవస్థలు

మన సాక్షి గొంతుక డెస్క్ పీఎం సూర్య ఘర్ పథకం దేశంలోని 20 లక్షల ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థలు అమర్చామని, త్వరలోనే మరో 30 లక్షల ఇళ్లపై అమర్చి..మొత్తం 50 లక్షల నివాసాలకు ఈ సదుపాయాన్ని విస్తరించాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా కేంద్ర కొత్త, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. మొత్తం కోటి ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్తు వ్యవస్థలు అమర్చడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గుర్తు చేశారు. 'కొన్ని రాష్ట్రాలు శరవేగంగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను అమర్చుతున్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. మరికొన్ని రాష్ట్రాలు యుటిలిటీ లెడ్ మోడల్‌కి అనుమతి ఇచ్చినట్లు మంత్రి తెలిపారు



# వాట్సాప్‌లోనూ జిహెచ్ఎంసి సేవలు...



మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలోని జీహెచ్ఎంసీ అధికారులు పౌరుల సౌకర్యం కోసం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు.దీంతో ఇకపై ప్రజలు ఆఫీస్ వరకు వెళ్లకుండానే ఇంట్లో నుంచే తమ ఫోన్‌లోని వాట్సాప్ ద్వారా తమ సమస్యలపై ఫిర్యాదులు చేయడం, పన్నులు చెల్లించడం చేయవచ్చు. ఇందుకోసం అధికారులు ఏఐ ఆధారిత సరికొత్త వాట్సాప్ చాట్‌బాట్‌ను కూడా రూపొందిస్తున్నారు.

# తెలంగాణలో భారీ వర్షం



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు దంచి కొట్టాయి.. గురువారం కొన్ని జిల్లాల్లో కొద్ది గంటల్లోనే కుండపోత వర్షాలు కురవగా.. మరికొన్ని జిల్లాల్లో పొద్దంతా ఎడతెరిపి లేకుండా ముసురు పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాకపోకలు స్తంభించాయి. పలుచోట్ల వాగులు, చెరువులు పొంగిపొర్లగా.. పంటపొలాలు మునిగిపోయాయి. గురువారం (ఉదయం 8.30 నుంచి రాత్రి 9 వరకు) అత్యధికంగా ములుగు జిల్లా జేడీ మల్లంపల్లిలో 19.40 సెంటీమీటర్ల వర్షం కురవగా.. రంగారెడ్డి జిల్లా గున్‌గల్‌లో 18 సెం.మీ., యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాకలో 17.5, అదే జిల్లా మోటకొండూర్‌లో 16.5 సెం.మీ. వాన పడింది. ఇక మెదక్‌లో 3 గంటల్లోనే 17 సెం.మీ. కురవగా.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలోని బోర్నపల్లిలో 2 గంటల్లోనే 16 సెం.మీ. వర్షం పడింది. మెదక్‌లో ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సన్నగా ప్రారంభమైన వర్షం కాస్తా కాసేపటికి కుంభవృష్టిలా మారింది.

మన సాక్షి
గొంతుక
శుక్రవారం12 సెప్టెంబర్ 2025

# వంక భాస్కర్ మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు..



( మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామ వాస్తవ్యులు, వంక భాస్కర్ ఉదయం స్వర్గస్తులయ్యారు...విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి వంక భాస్కర్ గారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు వంక భాస్కర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, బిజెపి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు వంక ప్రభాకర్ తదితరులు నివాళులు అర్పించారు.



# పొద్దునే కిచ్చెన్న ప్రత్యక్షం - కాలనీవాసుల పరేషాన్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కిచెన్న గారి లక్ష్మారెడ్డి.... మాట్లాడుతూ ఛాయ్ ఫే చర్చ... కాలనీ సమస్యలు వాటి పరిష్కారానికి మార్గాలు ఏంటీ అంటూ ప్రశ్నించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.విషయం: ఉదయమే (పొద్దునే) వాకర్స్ తో మాట్లాడిన కె ఎల్ ఆర్ .. మార్గదర్శి, టెలిఫోన్ కాలనీ పెద్దలతో టీ, బిస్కెట్ తో చర్చలు మొదలు పెట్టారు. వయసులో పెద్దవారికి నమస్కరిస్తూ... రిస్కూలను తీరుస్తానని హామీ ఇచ్చారు.లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి రాకతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.సేవకుడే నాయకుడు అంటూ... రైతుబజార్లు - విద్యావాలంటీర్లకు తెరతీసిన కేఎల్ఆర్ సేవలను గుర్తు చేశారు కాలనీ సీనియర్లు.చిరు సన్మానం - సత్కారంతో సంతోషం వ్యక్తం చేసిన సీనియర్ సిటిజన్స్... ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా ప్రకటించాలి

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//రామగుండు కోల్ మైన్స్ కాంట్రాక్ట్ సంప ఓం సమావేశంలో ముఖ్య ఆసిఫ్ యాదగిరి సత్తయ్య ఆధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ జలిల బారతీయ కరాన్ జూక్నంఘ్ కిఎంఎస్ చేపట్టిన దీర్ఘకాళిక ఆందోళ న కార్యక్రమాలు దేశ వ్యాప్త బొగ్గు పరిశ్ర లో జూలై 23 సెప్టెంబర్ 17 వరకు చేపట్టిన ఆందోళ సం ఫలితంగా, కొబ్ ఇడియా కాంట్రాక్ట్ కార్మికుల కోసం ప్రభాస నిర్ణయాలు తీసుకు పుట్లు తె 11 20248 రోల్ ఇండియా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు -సమావేశంలో చట్టబర్లమైననిబంధనలు ఇప్పటికే ఆయన ప్ర ఉద్యోగ భద్రత సంక్షేమం. ఆర్థిక ప్రలబాణాలు కప్పంచేందుకు ఆమోదం లభించిందన తెలిపినారు ఇండియా బోర్డు సమావేశంలో సమున్న ముఖ్య వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బీమా పథకాలలో నమోదం చేయడానికి చర్యలు తీసుకుంటాడుండ తెలిపినారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోంన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పిఎంవి మైకండియా పోర్ట్ మాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ క్వార్టర్స్ అలాట్ మెంట్ నివాసానికి అవసరమైన వినతులు కల్పించుల మూడు సంవత్సరాల లోపు సర్వీస్ కలిగిన కార్డ్ కాంభవులకు ఆవిసరమైతే వైద్య శిబిరాలు నిర్వహించుటకు చర్యలు తీను కుంటారని ఆ నాడు.కార్డ్ కార్మికులురాలుసింగరేణిక కోల్ ఇండియాలో ప్న ద కాక తక్షణమే సించే కోల్ మైన్స్ కాంట్రాఫ్ట్ సుహూర్ సంఘ్ బిఎంఎస్ అధ్యక్షడప జరిగిన సమావేశంలో పాల్గొన్న గట్టు శ్రీనివాస్ వీడియా కార్యదన్న సింగరేణి కోట్ మైన్స్ కార్యక సమ్ బి.వెలఎస్. రంజ్ మహేందర్, జాడ కం రెడ్డి శ్రీనివాస్ ముంత పోడమ్మ కావల పాల్గొన్నారు.



# గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలి

మన //సాక్షి/ గొంతుక//గోదావరిఖని// పెద్దపల్లి: ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి.వేణు. జే.అ రుణశ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాల ను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనంగా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్నాన ఘాట్ ల సంఖ్య, నూతనంగా స్నాన ఘాట్ నిర్మాణ ప్ర తిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. గతంలో పెద్దపెల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మజాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం. సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ, ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్ట ర్ తెలిపారు గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బతిన్నందున నూతన ఘాట్ నిర్మాణం. గౌతమేశ్వర ఆలయం వద్ద ప్ర స్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు ఆదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్ర తిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గం గయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 11 నుంచి 14 వరకు మిషన్ భగీరథ

# నీటి సరఫరా నిలిపివేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు శంకర్‌పల్లి మున్సిపాల్టీ, మండలంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ చేవెళ్ల సబ్ డివిజన్ ఈఈ చల్మారెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కామదానం నుండి కడ్తాల్ మధ్యలో గేట్ వాల్స్, పైప్ లైన్ల మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయని, అందువల్ల సెగ్మెంట్లోని షాబాద్, చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాలలో నీటి సరఫరా 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఉండదని తెలిపారు. ఈ విషయం ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలిపారని చెప్పారు. అలాగే చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ కు తెలియజేశారని చెప్పారు. నాలుగు రోజులు ఆదివారం వరకు మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అందుకు తాము చింతిస్తున్నామని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.



# గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఆఫీసులు ముట్టడి చేస్తాము

మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.మారుపేర్ల సమస్య పరిష్కారం కోసం తక్షణమే సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడండి సింగరేణి లో మారుపేర్ల సమస్య పరిస్తరించడానికి తక్షణ ముఖ్యమంత్రి రేమంత్ రెడ్డితో మాట్లాడాలని, ఈ సమస్యలను పరిష్కరించడానికి గట్టి ప్రయత్నం చేయాలని సింగరేణి కార్మికుల పిల్లలు కోరారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్ష జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణి లో గుర్తింపు సంఘమైన ఎంటీయూసీ నార్యాలయానికి నూరుపేర్ల పరిష్కారంపై అడగణానికి ప్రశ్నించడానికి మా బాధలు మొర పెట్టుకొని వేడుకోనీ విజ్ఞప్తి చేయడానికి వెళ్ళాం. మాకు సరైన సమాధానం చెప్పకుండా సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మారు పేర్ల విజిలెన్స్ ఇది రెండు నాలుకల జోక్యం కాదా, అయ్యా సీతారామయ్య గారు ఈ ప్రెస్ మీట్ ద్వారా మిమ్మల్ని అడిగేది ఒకటే దయచేసి ప్రభుత్వం చేతిలో ఉన్నది అని అన్నారు కాబట్టి తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరి కార్మకులకు సంబంధించిన ప్రధానమైన సరుస్య ఈ మారు పేరు మరియు విలిలోని పెండింగ్ కేసుల సమస్య పైన పరిష్కారం మాపించండి. సూటిగా ఇప్పుడు ఒకటే అడుగుతున్నాము కాలయాపన చేయవద్దు. లేదా మాకు ప్రభుత్వం స్పందన లేదు సానుకూలంగా లేదు అన్నట్లయితేమీరు సింగరణి నీ ఒత్తిడి చేసిన లాభం లేదు అని తెలిసి కూడా కావాలని ఏవైతే ప్రక్చర్ మీటింగ్లో పెట్టినటువంటి ఒప్పందాలను కుదురుచండి. అంటే యాజమాన్యం సాదాసీదా చెప్పూడే వస్తుంది ఇది ప్రభుత్వం వెచిసీజ్ సంబందించినది ఖయ్యా నీజురామయ్య గారు. ప్రభుత్వం దృష్టికి తీసుకున్నామని అంటున్న కూడా ప్రభుత్వం సహాయం తీసుకోకుండా ఇటీ దూరు పేర్లు మరియు విబిరిన్స్ పెండింగ్ కేసుల సమస్య ఎలా పరిష్కారిస్తారు అని దీనికి సమాధానం మిమ్మల్ని కార్మికులందరూ కూడా అడుగుతున్నారు. ఇటీ ప్రెస్ మీట్ లో లడ్డు శ్రావణ్ గౌడ్, అక్కు శ్రావిడ్, పాఠపల్లి హరీష్, వంగ సంతోష్ సందీప్, అంచంపల్లి ఓం ప్రకాష్, డిష్ బాబు, పుట్ట సత్యం, సంతోష్, వంకీ, ధనాద రాజు, మోత్కూరి రవికుమార్ తదితరులు మారుపేర్ల కార్మికుల నిల్లలు ప్రెస్సీల్లో పాల్గొన్నారు.



# బస్సు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం

## మీదాని డిపో ఎస్టిఐ గురు స్వామికి వినతి పత్రం అందజేసిన నాయకులు



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ సుల్తాన్పూర్ మున్సిపాలిటీ లో ఆరు సంవత్సరాలుగా సుల్తాన్పూర్ ప్రజలకు బస్సు రాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం %-% వెంటనే బస్సు నడపకపోతే ప్రజలు రోడ్డెక్కే పరిస్థితి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామ ప్రజలు ఆరు సంవత్సరాలుగా ఒక్క ఆర్టీసీ బస్సు కూడా రాకపోవడంతో తీవ్ర అవమానకర పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వృద్ధులు, మహిళలు, గర్భిణీ స్త్రీలు, రైతులు, విద్యార్థులు ప్రతిరోజూ ప్రయాణం కోసం నరకయాతన పడుతున్నారు. అంతేకాకుండా కాలేజీకి వెళ్లే సమయం తిరిగి వచ్చే సమయంలో విద్యార్థినీలు ఆకతాయిలో అల్లర్ల ఎదురుకోవడం జరుగుతుందిమల్లాపూర్ మీదుగా సుల్తాన్పూర్ గ్రామం పక్కనుండి పహాడ్ షరీఫ్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, తుక్కుగూడ, కందుకూర్, కడ్తాల్, అమంగల్, కల్వకుర్తి వంటి ప్రదేశాలకు అనేక ఆర్టీసీ బస్సులు వెళ్తున్నా, సుల్తాన్పూర్ ప్రజలపై మాత్రమే అధికారులు పీడన మోపుతూ బస్సు ఆపకపోవడం గ్రామ ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తోంది.ఈ అన్యాయాన్ని గ్రామస్తులు భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములన్న దృష్టికి తీసుకురావడంతో, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ ప్రజలు కలిసి మీధాని డిపో ఎస్ టి ఐ గురు స్వామికి వినతి పత్రం సమర్పించారు.బిజెపి నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్పష్టంగా హెచ్చరిస్తూ %-% “తక్షణమే బస్సు సేవలు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు. ఆరు సంవత్సరాల నిర్లక్ష్యం ఇక మించదు” అని గట్టిగా తెలిపారు.ఈ నేపథ్యంలో డిపో అధికారులు సానుకూలంగా స్పందించి, త్వరలో సుల్తాన్పూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం బస్సు సేవలు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో బ్యాంక్ డైరెక్టర్ ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ రావుల మల్లేష్ సుల్తాన్పూర్ గ్రామస్తులు ఏను యాదిరెడ్డి, రామాచారి, కళ్లెం మురళీధర్ రెడ్డి, రవి, మలేష్, జి. నర్సింహా, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్ కే. జోగయ్య, దేవమ్మ, జయమ్మ, ఈరమ్మ, కృష్ణవేణి, యాదమ్మ, మంగమ్మ, నిర్మల, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన పసుపుల మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



(మన సాక్షి గొంతుక/ 11, సెప్టెంబర్ మహమ్మదాబాద్ ప్రతినిధి:)మహబూబ్‌నగర్ జిల్లా, మహ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన పసుపుల మల్లయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కమతం రాజేందర్ రెడ్డి ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోవడంతో, ఆయన అనుచరులు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మల్లయ్య కుటుంబ సభ్యులకు రూ. 5,000లను అందజేయడం ద్వారా కుటుంబానికి తమ మద్దతును తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మల్లయ్య మరణం కుటుంబానికి తీరని లోటు అని, ఇలాంటి పరిస్థితుల్లో సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆయనతో పాటు శివకుమార్, కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక గ్రామ పెద్దలు పాల్గొని మల్లయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కమతం రాజేందర్ రెడ్డి తరపున అందించిన ఈ ఆర్థిక సాయం మల్లయ్య కుటుంబానికి కొంతమేరకు ఉపయుక్తం అవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుని అంతిమయాత్రలో

# పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి..



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కీర్తిశేషులు దయ్యాల రాజు అకాల మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి లోనైనా సబితా ఇంద్రారెడ్డి భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా హుటా హుటిన కొత్తూరు గ్రామం చేరుకొని లిరాజు మృతదేహంపై పూలమాలవేసి సంతాపం తెలిపిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ రాజు లేని లోటు ఎవ్వరు తీర్చలేనిదని చెప్పి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# మోదీ కానుకగా పదవతరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ....



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన ఎంఈఓ జయసింహ. ఎంపీఓ ప్రవీణ్. ప్రధానోపాధ్యాయురాలు అనుపమ. నీరజ. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ .మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో టె న్త్ క్లాస్ చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ



తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమం లో భాగంగానే మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను గురువారం రోజున అందించడం జరిగిందని బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం గారు తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిళ్లను దశలవారీగ పంపిణీచేయడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. మాజీ ఎంపీటీసీ రాచర్ల రమేష్. సంఘని రవి. బొట్ల ప్రసాద్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. జనగం రాములు. డబ్బు గోవర్ధన్ రెడ్డి. కెల్లేటి రమేష్. రుతకిషన్. నీలం రవి. కొండబత్తిని విజయ్. సామ మైపాల్ రెడ్డి. కట్కం లత. అవుదుర్తి రమ. కోన శ్రీనివాస్. కర్బుజా చక్రం గౌడ్. పంబాల గంగాధర్. గుండేటి గంగారం. పొన్నగంటి గౌతం. కటకం హర్షవర్ధన్. స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో కేబుల్ ఆపరేటర్ల ధర్నా...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ నగరవ్యాప్తంగా జిహెచ్ఎంసి పరిధిలో కేబుల్ ఆపరేటర్లు గురువారం ధర్నాకు దిగారు ఎలక్ట్రిసిటీ అధికారులు తరచూ ఈ మధ్య ఇంటర్నెట్ కేబులు వైర్లు కట్ చేయడం ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఇలా కట్ చేయడం వల్ల వినియోగదారులకు సేవలు అంతరాయం కలుగుతుందని అలాగే తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని కేబుల్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆపాలి ఆపాలి కేబుల్ వైర్లను కట్ చేయడం ఆపాలి అనే నినాదాలతో వారు ధర్నాలో నినాదాలు చేశారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే కేబుల్స్ వైర్లను తొలగించడం అన్యాయమని వారు మండిపడ్డారు. కోర్టు తీర్పును శిరసా వహిస్తామని అలాగాని తమ పొట్ట కొట్ట వద్దని వెంటనే తెలంగాణ ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ఆపరేటర్లను మరియు వినియోగదారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిమ్స్ లో ఇకపై ఆన్ లైన్ వాట్సప్ రిజిస్ట్రేషన్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో ఇకనుండి ఆన్ లైన్ మరియు వాట్సాప్ లోనే రిజిస్ట్రేషన్ విధానాన్ని అందుబాటులోకి వారం పది రోజుల్లో తీసుకువస్తామని నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప మీడియాకు తెలిపారు. రోజురోజుకు నిమ్స్ ఆస్పత్రిలో పేషంట్ల రద్దీ పెరుగుతుండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారని గంటల తరబడి లైన్లో వేచి ఉండకుండా మెరుగైన సేవలు అందించేందుకు నిమ్స్ ఆస్పత్రి సిద్ధం చేస్తుందని ఆయన తెలిపారు. ఆన్ లైన్ విధానం అందుబాటులోకి తీసుకువస్తే రోగులకు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ద్వారా త్వరగా సేవల అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. రకరకాల వ్యాధులతో వచ్చి లైన్లో వేచి ఉండి వారు పడే బాధను మేము చూడలేక నిమ్స్ ఆస్పత్రి వైద్యులంతా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వారం పది రోజులలో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని వీటిని వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

# మా అధినేత చల్మెడపై అనవసరపు మాటలు మాట్లాడవద్దు



మన సాక్షి గొంతుక మేడిపల్లి సెప్టెంబర్ 11: మా నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని, చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థతో నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలోని పేదలకు ఎన్నో ఉచిత వైద్య సేవలు అందించి వైద్య ప్రదాతగా పేరు తెచ్చుకున్నారని మేడిపల్లి-భీమారం మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొన్న మా ఇన్చార్జి చల్మెడ మండలంలోని సమస్యలపై ప్రెస్ మీట్ పెడితే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా ఇష్టం వచ్చి నట్లు మాట్లాడుతున్నారని, దమ్ముంటే స్థానిక సంస్థలు పెట్టండి... మా బిఆర్ఎస్ బలం బలగం చూపిస్తామని సవాలు విసిరారు. చందుర్తి-మోత్కురావు పేట రోడ్డు ఎందుకు వేయడం లేదని అడిగితే.. దానిపై మాట్లాడకుండా మా నాయకుడు ప్రజల్లో ఉంటాడని,రోజు నియోజకవర్గ%శీ%లో తిరుగుతాడని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు.శిలాఫలకాలు శంకు స్థాపనలకు కొబ్బరికాయ కొట్టి పోవడం కాదు.. అభివృద్ధి చేసి చూపించాలనీ,మీ నాయకునికి ఫోటోల మీద ఉన్న ప్రేమ... అభివృద్ధి చేయడంలో మాత్రం లేదనీ , కలికోట సూరమ్మ ప్రాజెక్టుపై మాట్లాడితే... దానిపై అసలు మీకు అవగాహన ఉందా.. ఎన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించాలి.. ఇంత డబ్బు అవసరం ఉంటుంది... ఎంత భూ సేకరణ చేయాలి వాటిపై మొదటగా దృష్టి సారించండి,పనులు జరగడం లేదని అడిగితే చాలు.. ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం అలవాటై పోయిందని అన్నారు. అలాగే సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కావాలంటే సుమారుగా 18వేల ఎకరాల భూసేకరణ జరగాలి... దాదాపుగా 450 కోట్ల రూపాయల అవసరం ఉంటాయి... కేవలం 10 కోట్లు తీసుకువచ్చి కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెబుతున్నారనీ,ప్రాజెక్టు పూర్తి ఏ విధంగా సాధ్యమైతుందనీ ప్రశ్నించారు. రైతులకు యూరియా అందించడంలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ విఫలమైందనీ,యూరియా కోసం రైతన్న ప్రశ్నిస్తే వారిపై కేసులు పెడుతున్నారని, పొన్నం ప్రభాకర్ కు, ఆది శ్రీనివాస్ కు ఇలాంటి పెద్ద పదవులు మళ్ళీ రావు కావున ప్రజా సమస్యలపై పోరాటం చేసి అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలవండనీ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది... ఇందులో రైతు భరోసా పేరిట ఒక్కోక్క రైతన్నకు ఎకరానికి 18 వేల రూపాయల బకాయి ఉంది... అలాగే మహిళలకు చేయూత పథకం కింద 2000 పింఛన్ ను 4000 రూపాయలు చేస్తామని చెప్పిన బకాయి సుమారుగా ఇప్పటికీ 42 వేల రూపాయలు ఉంది.. అలాగే మహాలక్ష్మి పథకంలో భాగంగా ఒక్కొక్క మహిళకు 2500 ల చొప్పున 52,500 రూపాయల బకాయి ఉందని ఇవన్నీ ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకులు కలికోట సూరమ్మ ప్రాజెక్టుపై పూర్తి అవగాహన తెచ్చుకున్న తర్వాతే ప్రెస్ మీట్ లు పెట్టడం మంచిదని మా ఉద్దేశం అని అన్నారు.సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్ మాట్లాడుతూ మా నాయకుడు చల్మెడ 1990లోనే ద్విచక్ర వాహనంపై నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రతి ఊరును తిరిగిన వ్యక్తి... ఆయనకు అన్ని గ్రామాలపై పట్టు ఉంది... మా అందరికీ సుపరిచితుడే... మతిలేని మాటలు కాంగ్రెస్ నాయకులు మాట్లాడవద్దని హెచ్చరించారు. ఈనాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 600ల రోజులు గడుస్తున్నప్పటికీ కేవలం భూమి పూజలకు శంకు స్థాపనలకు తప్ప అభివృద్ధి ఏం చేసింది చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కాకపోవడంతో మండలాల్లోని రైతన్నలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వెంటనే కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇట్టి సమావేశంలో ఉమ్మడి మేడిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కందుకూర్ మండల కేంద్రంలో కార్మికుల మహాసభ

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ మాట్లాడుతూ....మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభ కే ప్రభావతి అధ్యక్షతన కందుకూర్ లో జరిగింది .ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తీసుకొచ్చి స్కూలు పిల్లలకు తల్లి పాత్ర పోషిస్తూ భోజనాలు వండి పెడుతున్న కార్మికులకు ఇప్పటికీ బిల్లులు రాక నాన్న ఇబ్బందులు పడుతున్నారు 9వ తరగతి నుండి పదో తరగతి వరకు సంవత్సర నుండి బిల్లులు రాలేదు . ఇప్పటి ధరలకు అనుకూలంగా ధర కట్టివ్వాలి తప్ప ఎప్పుడు ఇష్టమెంటేషన్ ప్రకారంగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహాసభలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలుగా కే ప్రభావతి ప్రధాన కార్యదర్శిగా. కే శ్రీనివాస్ ఉపాధ్యక్షురాలుగా జి అశ్విని కోశాధికారిగా బాలమని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శేఖర్ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# సిటీ లో లా అండ్ ఆర్డర్ తప్పింది ఎమ్మెల్యే కృష్ణారావు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ కూకట్ పల్లిలో మహిళా హత్య కేసు పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాళు చేతులు కట్టేసి దుర్మార్గంగా చంపేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇటీవల ఈ మధ్యకాలంలో చిన్న పిల్లను ఒక మైనర్ అబ్బాయి చంపేయడం తనను చాలా బాధించిందని సిటీలో లా అండ్ ఆర్డర్ తప్పిందని ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపించారు. వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పోతుందని అంతకులను వెంటనే పట్టుకొని తగిన బుద్ధి చెప్పాలని ఆయన పోలీసులకు సూచించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ సిటీ ఇమేజ్ పెరిగిందని ప్రస్తుతం జరుగుతున్న నేరాలను చూసి హైదరాబాదుకు వేరే ప్రాంతం వారు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నేరాలపై ప్రత్యేక శ్రద్ధ చూపి నేరాలు జరగకుండా చూడాలని ఆయన కోరారు. కాగా స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో రేణుక అగర్వాల్ హత్య కేసు పోలీసులకు సవాల్ గా మారింది. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు అనుమానితులు సెల్లార్ లోని స్కూటీపై ఓ పెద్ద బ్యాగు తీసుకుని వెళ్లిన దృశ్యాలను పోలీసులు మీడియా విడుదల చేశారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# గల్ఫ్ కార్మికుడి కష్టార్జితం సౌదీ బ్యాంకులో బందీ




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు పదేళ్ల శ్రమ ఫలితం 21,500 సౌదీ రియాళ్ళు (సుమారు రూ.5 లక్షలు) బ్యాంక్ లో చిక్కుకున్నాయి రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం, తెర్లుమద్ది గ్రామానికి చెందిన రాగం రాజమల్లు సౌదీ అరేబియా దేశం అభా పట్టణ సమీపంలోని అల్-హరాజా మున్సిపాలిటీలో 2014 నుంచి 2025 వరకు 10 సంవత్సరాల పాటు క్లీనర్ గా పనిచేశాడు. రాజమల్లు పనిచేసిన పదేళ్ల కాలానికి సంబంధించిన 'ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్' (ఉద్యోగ విరమణ ప్రయోజనాలు) 21,500 సౌదీ రియాళ్ళు (సుమారు రూ.5 లక్షలు) సొమ్మును యాజమాన్యం సౌదీ లోని అతని బ్యాంకు ఖాతాలో జమ చేసింది. డబ్బు ను అకౌంట్ నుంచి తీసుకునే లోగానే అతన్ని ఫిబ్రవరి 12న ఇండియాకు పంపించేశారు. 'సౌదీ నేషనల్ బ్యాంక్' లోని తన ఖాతాలో ఉన్న సొమ్మును ఇండియాలోని తన బ్యాంకు ఖాతాకు బదిలీ చేయించాలని లేదా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ద్వారా అందించాలని కోరుతూ రాజమల్లు హైదరాబాద్, బేగంపేట ప్రజాభవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో మంగళవారం (09.09.2025) ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట వినతిపత్రం సమర్పించారు. . తన సమస్యను జిద్దా లోని ఇండియన్ కాన్సులేట్ (భారత దౌత్య కార్యాలయం) దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన కోరారు.

మన సాక్షి
గొంతుక
శుక్రవారం12 సెప్టెంబర్ 2025

## జోంగోని రాజేశం,త్రిలోచన్ రెడ్డి జిహెచ్ఎం లకు ఘన

# సన్మానం భగవద్గీతల ప్రదానం




మన సాక్షి గొంతుక మేడిపల్లి సెప్టెంబర్ 11:జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల రాయికల్ లో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జోంగోని రాజేశం ఈనెల ఉద్యోగ పదవీ విరమణ చేయనున్న సందర్భంగా వారికి, గెజిడెడ్ ప్రధానోపాధ్యాయులు పదోన్నతి పొందిన కల్వకోట కాంప్లెక్స్ జిహెచ్ఎం పొన్నాల త్రిలోచన్ రెడ్డి లకు రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల హిందీ కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు ఘనంగా శాలువాతో సత్కరించారు. వీరికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీతలను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోంగోని రాజేశం ఉద్యోగ జీవితంలో విద్యార్థులలో జాతీయ భావాలు, దేశభక్తిని పెంపొందించడమే కాకుండా ఉత్తమ విద్యార్థులుగా, పౌరులుగా తీర్చిదిద్దారని, హిందీ భాష అంటేనే జాతీయ భావాన్ని, మాతృదేశ ఔన్నత్యాన్ని చాటుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,రిసోర్స్ పర్సన్స్ వసంత రావు, యం.డి సయీద్ పాషా, మేన్నేని నీలిమ,హిందీ ఉపాధ్యాయులు రాపర్తి నర్సయ్య,నారాయణ, శంకరయ్య,మల్లయ్య, ఎద్దండి సునీల్ కుమార్,రమేష్, యశోద, సదాలక్ష్మీ, పద్మజ,కాంప్లెక్స్ హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్ గా ప్రొఫెసర్ డాక్టర్ వాణి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి సూపరిండెంట్ గా ఇంతవరకు పనిచేసిన డాక్టర్ రాజకుమారి వ్యవహారంలో రోగులు సిబ్బంది నుంచి వచ్చిన తీవ్ర ఆరోపణల విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గాంధీ ఆసుపత్రి సూపరిండెంట్ గా అడిషనల్ డీఎంఈ ప్రొఫెసర్ డాక్టర్ వాణిని నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ డాక్టర్ వాణి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరిస్తారని వారు చెప్పారు. ఇంతవరకు పనిచేసిన డాక్టర్ రాజకుమారి గాంధీ మెడికల్ కాలేజీ ఫిజియాలజీ ప్రొఫెసర్ గా వ్యావరిస్తారని గాంధీ వర్గాధికారులు తెలిపారు. గాంధీ ఆస్పత్రి వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులు గాంధీ సిబ్బంది పట్ల ప్రేమతో వ్యవహరిస్తానని ప్రొఫెసర్ డాక్టర్ వాణి మీడియాకు తెలిపారు.

## బీసీ హక్కుల సమస్యలపై ఆర్డిఓకి.. వినతి పత్రం

# అందజేసిన.. పల్నాటి యాదయ్య

## రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 11:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో... రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో... కందుకూరు ఆర్డీవో గారికి బీసీ హక్కుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు పల్నాటి యాదయ్య మాట్లాడుతూ... బీసీలు ఎదురుకుంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో ఎంపీటీసీ లకు సర్పంచులకు వర్డ్ సభ్యులకు ప్రతి గ్రామంలో జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు. బీసీ బందు బడ్జెట్ లో ప్రవేశపెట్టి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుచున్నాము. కేంద్రంలో రాష్ట్రంలో నామినేట్ పోస్టులలో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్రైవేట్ రంగంలో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. ఆర్థికంగా వెనుకబడిన పది శాతం కోటాలపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక కోణంలో వర్తింపజేయాలి. రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుండి మేలుకోవాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్య అందుబాటులోకి తేవాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర బీసీలకు ఇతర వర్గాలకు ఇండ్లు మంజూరు చేసి ఇంటికి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు ఆర్థిక అభివృద్ధిక చేతి వృత్తుల వారికి చిన్న మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పడానికి చిరు మధ్యతరగతి వ్యాపారులకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలి. మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేకుండా 10 లక్షల రూపాయలు వరకు రుణాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ వెంటనే హమాలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బీసీ సంఘం మహేశ్వరం మండలం కన్వీనర్ రాపోలు రమేష్. బీసీ సంఘం బాలాపూర్ మండల కన్వీనర్ డి. శంకరయ్య. బీసీ సంఘం కందుకూరు మండల కన్వీనర్ బి. రామచద్రయ్య. రాజు. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 న జరిగే ధర్నా ను జయప్రదం చేయండి




మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల మంచిర్యాల జిల్లా కేంద్రం లోని డే కేర్ సెంటర్ లో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం గజెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కోల్ ఇండియా,సింగరేణి విశ్రాంత బొగ్గు ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను, కోల్ ఇండియా సింగరేణి యాజమాన్యాలను డిమాండ్ చేసారుగత27సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువుభత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంచాలని కనీస పెన్షన్ 15 వేలుగా చెల్లించాలని అధికారులకు మాదిరిగానే 2017 నుండి 20 లక్షల గ్రాడ్యుటీ చెల్లించాలని అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు కల్పించాలని ఏరియా హాస్పిటల్ లలో ఉచితంగానే బొగ్గు ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని బీపీ , షుగర్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అర్హులు అయినా విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్, వైట్ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇళ్లు లేదా 200 గజాల కాలి స్థలం ఇవ్వాలని అన్నారు 60 సంవత్సరాలు పై బడిన బొగ్గు పెన్షన్ దారులకు , వయో వృద్ధులకు రైల్వే ట్రైన్ లలో , ఆర్టీసీ బసుల్లో గతం లో మాదిరిగానే రాయితీ లు కల్పించాలని సికింద్రాబాద్ ఎంపీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఈ నెల 15 న కోల్ ఇండియా సింగరేణి ఏరియా లలో విశ్రాంత బొగ్గు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేయాలని తీర్మానించడమైనదని సింగరేణి లో మారుపేర్లు సరి చేయాలని ఈ సందర్భంగా విశ్రాంత బొగ్గు ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అని కరువు భత్యం తో కూడిన కోల్ మైన్స్ పెన్షన్ 50 శాతం పెంచాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న , అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదారి నర్సయ్య , సలహాదారులు మహేందర్ రాజు , పి పోశయ్య , సింగరేణి అల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ గోదావరిఖని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య , ప్రధాన కార్యదర్శి పట్నం సత్తయ్య , రంగిశెట్టి వెంకన్న , మొహమ్మద్ రఫీ , మందమర్రి అధ్యక్షులు ఆర్ కొమరయ్య , ఉపాధ్యక్షులు రామ్ రావేందర్ భవాని , నాయకులు రమేష్ , ఎల్లబోని గంగయ్య గద్దెరగాడి, మేకల రామయ్య శ్రీరాంపూర్ , రాజన్న గౌడ్ , విఘ్నేష్ , కె అంజన్న , పి జగ్గారావు , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ బిక్షపతి మృతి...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ ఆత్మకూరు మండలంలోని నీరుకళ్ళ గ్రామానికి చెందిన మేడ బిక్షపతి 58 హెడ్ కానిస్టేబుల్ మృతి చెందడంతో నీరుకుళ్ళగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి పోలీస్ డిపార్ట్మెంట్ లో గత 25 సంవత్సరాలు నుండి ఎలాంటి మచ్చ లేకుండా పలు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ పలు కీలక రాజకీయ నాయకులకు అంగరక్షకుడిగా విధులు నిర్వహించి తనదైన ముద్ర వేసుకున్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ లోనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో తనదైన ముద్ర వేసుకున్నారు. వృత్తిలో పై అధికారులకు అనుసంధానంగా ఉంటూ అధికారుల అభినందనలు పొందారు.అతనీ మరణంతో మూడు గ్రామాల ప్రజలు శోకసముద్రంలో మునిగారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నాడు బిక్షపతి మృతితో తన స్నేహితులు బంధుమిత్రులు పోలీస్ అధికారులు రాజకీయ నాయకులు నీరుకుళ్ళ పెంచికలపేట కేశవాపూర్ గ్రామ ప్రజలు అందరు వచ్చి హెడ్ కానిస్టేబుల్ బిక్షపతి భౌతికాయాని సందర్శించి నివాళులర్పించారు.

# మోడల్ స్కూల్ లో నూతన వంట గది ఏర్పాటు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 11సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి మోడల్ స్కూల్లో నూతన కిచెన్ షెడ్డు, సంకెనపల్లి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ కృపాకర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,ఆలయ కమిటీ చైర్మన్ పూధరి రమేష్,మాజీ ఉప సర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి, ముచ్చర్ల తిరుపతి,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్ రావ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జూపాక ప్రవీణ్,బిసగోని హరీష్ గౌడ్,సప్ప లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల రవి, దుంపటి సత్యం,పాదం శ్రీనివాస్, నాయకులు మన్నె జితేందర్, వేణుక శ్రీనివాస్, అన్నమనేని సత్యనారాయణ రావు,రామిళ్ల లక్ష్మణ్, మొకనపెల్లి సతీష్,ఆశయ్య,వేముల ప్రవీణ్, గర్వన్దుల శ్రీనివాస్,నర్సయ్య, రాయంచు సతీష్,శ్రీహరి, బుచ్చయ్య,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసాద్,పంచాయతీ రాజ్ ఏ.ఈ రాజ్ ,కుమ్మరిపల్లె,సంకనపెల్లి పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా మందిరం కు వెళ్లే రోడ్డును శివం రోడ్డుగా నామకరణం చేయాలి



మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 11: కోరుట్ల సత్య సాయి బాబా సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి చింత అశోక్ కోశాధికారి గుండేటి ఆనంద్ ప్రచార కార్యదర్శి చింత రూపలత ట్రస్టిస్ బోర్డు తీర్మానంతో ఏకలవ్య నగర్ ద్వారా సత్యసాయి బాబా మందిరంకు వెళ్లే రహదారిని శివం రోడ్డుగా నామకరణం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ కోరుట్ల నియోజకవర్గ. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు వినతి పత్రాన్ని అందజేశారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు కు సత్య సాయి సేవ ట్రస్టి నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సత్యసాయి బాబా 100వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఇంటింటా సాయి ప్రతి ఇంటా సాయి అనే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుకు శ్రీ సత్య సాయి బాబా చిత్రపటాన్ని సత్య సాయి సేవ ట్రస్టి కోరుట్ల మేనేజింగ్ ట్రస్టి చింత అశోక్ కోశాధికారి గుండేటి ఆనంద్ ప్రచార కార్యదర్శి చింతా రూపలత లు అందజేశారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ సత్యసాయి బోధనలు ప్రజలకు చాలా చేరువయ్యాయని మత సామరస్యానికి సేవా కార్యక్రమాలు చేయడానికి ప్రజలను ప్రోత్సహించ బడుతున్నాయని కొనియాడారు.సత్యసాయి మానవ విలువలైన సత్యం ధర్మం శాంతి ప్రేమ అహింస భావాలను మనమందరం పాటించి మానవ సేవయే మాధవ సేవగా చేయటమే ఆ మహాత్ముడికి మనం ఇచ్చే నిజమైన నివాళి అనే సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు చింత అశోక్ గుండేటి ఆనంద్ చింత రూపలత తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్కి వినతి పత్రం అందజేసిన

# ఎమ్మార్పీఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్



ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమి అని చెబుతూ అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి రూ 1000 వసూలు చేస్తున్నారు.ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్వినియోగం చేస్తున్నరు,అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జీలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లుకి భారం పడుతుంది.ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని,పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు,చాట్ల రాజేష్,బోనకల్ మండలం ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు మంద అశోక్ మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దాం

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ చింతకాని మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు.గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి చర్చించారు.గ్రామంలో బ్లీచింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు.గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి,పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ,డివిజన్ సిపిఎం కమిటీ సభ్యులు ఆలస్యం రవి,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు,యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్,సిపిఎం నాయకులు కందరబోయిన కొండలరావు,ఐకేపీ సీసీ భాస్కర్,విఓఏ లు గురిజాల విక్టోరియా,హెప్సిబా, మందశిరీష,అంగన్వాడీ టీచర్ పడిశాల సుజాత,గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు,కంభంపద్మ,భహాటం.ఫణిరాజు, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్,పడిశాలగోపి, ఓర్సుపుష్ప,బాషా సాహెబ్, పడిశాలయశోదతదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్మధిర ఉన్నత పాఠశాల హెచ్ డబ్ల్యు నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత టీవీఎం కాంప్లెక్స్ హెచ్ఎం మరియు మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ కు కాంప్లెక్స్ మీటింగులో మహిళా ఉపాధ్యాయునీయులు మరియు ఉపాధ్యాయులు అందరి ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగంపల్లి అప్పారావు,పిల్లి నరసింహారావు,ఎం శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్

# నుంచి ఆర్థిక సహాయం




సెప్టెంబర్11మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం మొదుగుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శంకర్ రెడ్డి,క్రిష్ణా రెడ్డి తల్లి మామిడి నీలమ్మ అనారోగ్య కారణంగా మరణించారు,వారి కుటుంబాన్ని మొదుగుంట బీఆరెస్ గ్రామ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అదేవిధంగా కే హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మల్లెపూల ఉపేందర్,మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి,పాల సంఘం చైర్మన్ మామిడి రామిరెడ్డి,మామిడి సాంబా రెడ్డి,మామిడి అంజిరెడ్డి,మామిడి ముత్యంరెడ్డి,సోలిపురం వెంకటరెడ్డి,సోలిపురం దేవేందర్ రెడ్డి,ఏనుగు అంజిరెడ్డి,మామిడి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# మందమర్రి కార్యాలయం ముందు “మహా ధర్నా




మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల జిల్లా మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయం మందమర్రి ముందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మహాధర్నా కార్యక్రమం ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమ, సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు దీర్ఘకాలిక



ఆందోళన కార్యక్రమాలు జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులను ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి నూతన బొగ్గు బావుల ఏర్పాటు, కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. జాతీయ సంపదను తీయుటలో కాలుష్య నివారణ పెరుగుతున్న క్రమంలో కాలుష్య నివారణకు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారుసింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి యాభై 50 లక్షల వడ్డీ లేని రుణం సంతింటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేసారుసింగరేణి వ్యాప్తంగా పెండింగ్ ఉన్న రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లను విడుదల చేయాలని తద్వారా నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు కారంపూడి శ్రీనివాసరాజు కేంద్ర ఉపాధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డొనికెల రమేష్ ఏరియా ఉపాధ్యక్షులు, గుర్రం ప్రదీప్ కుమార్ ఏరియా కార్యదర్శి, చెట్టు వీరన్న కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఊరకొండ తిరుపతి, అచ్చ ప్రదీప్ కుమార్, మంద రజినీకాంత్, మల్యాల రాజమల్లు, సప్పిడి నరేష్, రవి సాగర్, పోతులూరి రాజేందర్, ఉగాది రాములు, శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, మహిళా ప్రతినిధులు నల్ల సంగీత, వసంత, కమల, లక్ష్మి, కమల విజయ, మంద నాగమణి, ఆరుముళ్ళ లక్ష్మి, వేల్పుల దేవమ్మ, పుల్యాల ధనలక్ష్మి, సోకాసి సత్తక్క, బొంతల రమాదేవి తదితరులు పాల్గొన్నారు



## 13వ తేదీన ఉద్యమకారుల

# భరోసా బస్సు యాత్ర

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,13వ తేదీన ఉద్యమకారుల బస్సు యాత్ర ప్రారంభం చేస్తామని, గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని డాక్ బంగ్లాలో టియుఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్ ఆధ్వర్యంలోపత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, హాజరై,మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టి యు ఎఫ్ ఆధ్వర్యంలో 13వ తేదీన ఉద్యమకారుల బస్సు భరోసా యాత్ర ప్రారంభిస్తామని అన్నారు. 584 మండల కేంద్రాలలో ప్రతి ఒక్క ఉద్యమకారుడు ముఖాముఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు,250 గజాలు ఇళ్ల స్థలాలు, పెన్షన్, ఇచ్చిన హామీలను స్థానిక ఎన్నికల ముందే నెరవేర్చాలని, తెలిపి బస్సు యాత్రను ప్రారంభిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమకారులకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులతో ఇన్చార్జి ఎంపీడీవో

# సమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్పల్లి మండల పరిధిలోని మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, టిఏఎస్, ఎఫ్ఏఎస్ లతో ఇన్చార్జి ఎంపీడీవో గోపాలకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉపాధిహామీ పథకం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణము, వన మహోత్సవము, ప్రభుత్వ కార్యాలయాలలో సోలారైజేషణ్ చేయుటకు వివరములు సమర్పించుట గురించి అధికారులకు తెలియజేశారు.

# ఉపాధ్యాయ వృత్తి సేవ, సమాజానికి దారిదీపం



శంషాబాద్, మన సాక్షి గొంతుక :శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్లోని ఎస్.ఎన్.రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ, “చదువు ఒక్కటే పేదల తలరాతను మార్చగలదు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును ఉపాధ్యాయుల చేతుల్లో ఉంచుతారు. ఉపాధ్యాయ వృత్తి వృత్తి కాదు, అది సమాజానికి చేసిన సేవ” అని అన్నారు. తన జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఉపాధ్యాయులే మార్గం చూపారని గుర్తు చేసుకున్నారు.కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# గుడిసెల్లో కష్టాలు

## భూముల కోసం కోర్టు చుట్టే పేదల పోరాటం




చేవెళ్ల ప్రతినిధి, మన సాక్షి గొంతుక :ఇల్లు లేని పేదలకు గృహస్థలాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు పార్టీ గత మూడేళ్లుగా క్రమబద్ధంగా భూపోరాటం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో నమోదైన కేసులో గురువారం సీపీఐ నాయకులు చేవెళ్ల కోర్టుకు హాజరయ్యారు.చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 75లో నిరుపేదలకు ఇళ్లు కట్టేందుకు స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఎన్నో సార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించింది. పెద్ద ఎత్తున ధర్నాలు, మహాసభలు నిర్వహించింది. ఆ సమయంలోనే భూపోరాటంపై కేసులు నమోదు అయ్యాయి.ఈ కేసులో కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు కే. రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎం. సుధాకర్ గౌడ్, గీతపని కార్మికుల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, నరేష్, వినోద తదితరులు ఉన్నారు.ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని ఇంకా పట్టాల కోసం నిరీక్షిస్తున్న పేదల పోరాటం ఎర్రజెండా కింద ఎప్పటికీ కొనసాగుతుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవిపి ధర్నా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ జనగామ కలెక్టరేట్ ఎదుట ఏబివిపి జనగామ శాఖ ఆధ్వర్యంలోఆందోళన చేపట్టారు.నెహ్రూ పార్క్ నుంచి కలెక్టరేట్‌వరకు ర్యాలీగా వచ్చి కలెక్టరేట్లోకి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు.పోలీసులు అడ్డుకోవడంతో కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఏబివిపి జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేదంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సాయి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్,వంశీ,సాయి చరణ్,రాహుల్ దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

షాద్‌నగర్ :మన సాక్షి గొంతుకదేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఫరూక్‌నగర్ మండల పరిధిలోని శ్రీ అంబా భవాని మాత దేవాలయం అభివృద్ధి కోసం ఫరూక్‌నగర్ పీఏసీసీ చైర్మన్ బక్కన్న యాదవ్, కొందుర్గ పీఏసీసీ చైర్మన్ దామోదర్ రెడ్డి, కేశంపేట పీఏసీసీ చైర్మన్ జగదీశ్వర్, చేగూరు పీఏసీసీ చైర్మన్ అశోక్ లు కలిసి 2 లక్షల రూపాయల విరాళం అందించారు.ఈ విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా దేవాలయ చైర్మన్ ముత్యాల రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రాచీన దేవాలయాలు మన సంస్కృతి, సాంప్రదాయాల ప్రతిబింబం. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అంబా భవాని మాత దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరు అయ్యాయి. ప్రభుత్వం అందించే నిధులకు తోడు దాతల సహకారం ఉంటే ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు" అన్నారు.అలాగే సమాజానికి సేవ చేయడం అత్యంత ముఖ్యమని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందించిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు నారం శ్రీపాదరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారం పెంటరెడ్డి, ఆర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమీపంలో విద్యుత్ బుడ్డి ప్రమాదం: రెండు గొర్రెలు మృతి



(మన సాక్షి గొంతుక/ 11, సెప్టెంబర్, మహమ్మదాబాద్/ గండీడ్ ప్రతినిధి ): మహమ్మదాబాద్: గండీడ్ మండలం పగిడ్యాల్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల దగ్గర విద్యుత్ లైన్‌కు సంబంధించిన తీవ్ర ప్రమాదం సంభవించింది. మేతలో ఉన్న రెండు గొర్రెలు కరెంట్ షాక్‌తో మృతి చెందాయి. ఈ దుర్ఘటన గ్రామంలో భయానకి కారణమైంది.పాఠశాల వద్దే ఈ విద్యుత్ బుడ్డి ఉండటం వల్ల చిన్నారుల ప్రాణాలు ఎప్పుడైనా ప్రమాదానికి గురవుతాయనే భయంతో గ్రామవాసులు భయపడుతున్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, బుడ్డిని తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులకు గ్రామస్థులు తీవ్ర డిమాండ్ చేశారు.అంతేకాకుండా, మృతి చెందిన గొర్రెల యజమానికి భారీ ఆర్థిక నష్టం ఏర్పడింది. ఈ నష్టానికి పూర్తి పరిహారం అందించాలని, ప్రభుత్వం స్పందించాలని గ్రామస్థులు డాక్కొంటున్నారు. ఈ ఘటనపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ, అధికారుల నిర్లక్ష్యాన్ని ఆరోపించారు.



## మండల కేంద్రంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ మన సాక్షి గొంతుకు ప్రతినిధి ఏర్పుల రాజురాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని అంబా భవాని ఫంక్షన్ హాల్లో నెహ్రూ నగర్ లో మూడో మహాసభ 15 9 2025 రోజున ఉదయం 10 గంటలకు జరుపబడుతుంది ఇట్టి కార్యక్రమానికి భవనిర్మాణ కార్మికులందరూ జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గీస బిక్షపతి , అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు సంఘం దేవయ్య పిట్ల రాజు ఇల్లందుల నరసింహులు వివిధ గ్రామాల కార్మికులు కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది

## ఘనంగా రజాకార్" ప్రత్యేక ప్రదర్శన



హైదరాబాద్, సెప్టెంబర్ 11(మన సాక్షి గొంతుక)తెలంగాణ విమోచన దినోత్సవం (సెప్టెంబర్ 17) పురస్కరించుకుని బంజారా హిల్స్ ప్రసాద్ ఫిలిం ల్యాబ్‌లో "రజాకార్" ప్రత్యేక ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని విమోచన దినోత్సవ కమిటీ ఆధ్వర్యంలో, సినిమా నిర్మాత గూడూరు నారాయణ్ రెడ్డి సహకారంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు హాజరయ్యారు. అతిథులుగా విశ్వేశ్వరరెడ్డి ఎంపీ, రాకేష్ రెడ్డి ఎమ్మెల్యే, పాల్వాయి హరీష్ ఎమ్మెల్యే, వెంకట్రామరెడ్డి ఎమ్మెల్యే, కోమరయ్య ఎమ్మెల్సీ, కమిటీ ఛైర్మన్ సి. అంజి రెడ్డి ఎమ్మెల్సీ, కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.అలాగే పార్టీ నాయకులు, మేధావులు, విమోచన కమిటీ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, పాతూరి కర్ణ, దివాకర్, సినీ నటి జీవిత రాజశేఖర్, సినీ చాంబర్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు."రజాకార్ సినిమా తెలంగాణ విమోచన గాథను నేటి తరానికి చేరువ చేసింది" అని కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



## మోడల్ స్కూల్ బాలిక హాస్టల్ లో ఆరోగ్యపరీక్షలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గురువారం గొల్లపెల్లి మండల కేంద్రంలో మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ లో విద్యార్థులు పరీక్షలు నిర్వహింరు.అందులో మలేరియా,డెంగు, విష జ్వరాల పరీక్షలు చేసి అనంతరం ప్రాథమిక ఆరోగ్యంకేంద్రంగొల్లపెల్లి డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థినులకు ఆరోగ్యంగా ఉండుటకు డెంగు మలేరియా,సర్ది,జలుబు, అంటువ్యాధు లాంటి వచ్చినప్పుడు మీ సార్ల ద్వారా మాకు వెంటనే సమాచారం ఇచ్చినచో మా హెల్త్ సూపర్వైజర్లు వచ్చి మీకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు,తడిసిన దుస్తులను ధరించకూడదని విద్యార్థులకు పలు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్.నరేందర్,జి. పోచమ్మ, సూపర్ వైజర్, జి. సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్,జి.రజిత, కేర్ టేకర్ సుజాత, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మదాబాద్‌లో ప్రీ-ప్రైమరీ పాఠశాలల ప్రారంభానికి టీచర్, ఆయా పోస్టుల భర్తీ

(మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్,11, సెప్టెంబర్, ప్రతినిధి): తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక చొరవగా ప్రీ-ప్రైమరీ విద్యా కార్యక్రమం అమలులోకి వస్తోంది. ఈ క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలానికి చెందిన గాదిర్యాల్, సంగాయపల్లి ప్రభుత్వ పాఠశాలలు ఎంపికలోకి వచ్చాయి.ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులకు అవుట్‌సోర్సింగ్ విధానంలో ఒక్కో పాఠశాలకు ఒక ప్రీ-ప్రైమరీ టీచర్ (అర్హత: ఇంటర్మీడియట్, చందా: రూ.8,000) మరియు ఒక ఆయా (అర్హత: 7వ తరగతి, చందా: రూ.6,000) నియమితులు కాబడతారు.ఈ ఉద్యోగాలకు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. ఆసక్తి చూపుతున్న అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సెప్టెంబర్ 15, 2025 ముందుగా సాయంత్రం 4 గంటలకు సమర్పించాలి. మండల స్థాయిలో దరఖాస్తుల పరిశీలన అనంతరం ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. దరఖాస్తు ఫారమ్‌లు పాఠశాలలు మరియు స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాల నుంచి పొందవచ్చు.ఈ నియామకాలు తాత్కాలిక స్వభావం కలిగి ఉంటాయని, పాఠశాల విద్యా విభాగం జారీ చేసిన మార్గదర్శకాలు మాత్రమే వర్తిస్తాయని మండల విద్యాధికారి రాజు నాయక్ స్పష్టం చేశారు.

## పేకాట స్థావరాలపై ఉక్కుపదం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 11 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)బుగ్గారం మండల కేంద్రం శివారు లో పేకాట ఆడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుగ్గారం ఎస్సై సతీష్, తన సిబ్బందితో కలిసి పేకాటరాయుళ్ల పై దాడి చేయగా, గ్రామంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకుని, వారి వద్ద గల 5640/- రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టనైనది. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ బుగ్గారం మండల పరిధిలో ఎలాంటి నిషేధిత ఆటలు ఆడడం గాని , ఆటలాడే వారిని ప్రోత్సహించడం గాని చేయరాదు. మీ గ్రామంలో పేకాట ఆడుతున్నట్టు తెలిసిన యెడల అట్టి సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేసిన, వారి వివరాలను గోపంగా ఉంచుతాం అన్ని తెలిపారు.

## డబుల్ రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ మండల నాయకులు

సెప్టెంబర్11మన సాక్షి గొంతుక ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న మండల కేంద్రంలోని మెయిన్



రోడ్ నుండి హై స్కూల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోడ్డు పనులను పరిశీలించారు,ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఈ రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయాని నాటకం ఆడుతూ పత్రికల్లో పీఆర్ స్టంట్లు పాలాభిషేకాలు చేశారు, అయితే వాస్తవానికి ఒక్క తట్ట మట్టిని కూడా వేయలేదు ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు,స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు... అయితే ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక్క సంవత్సరం లోపలే తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో నిధులు మంజూరు చేయించి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించగలిగం ఇది మా ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనం అని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లాల శేఖర్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,నోముల వెంకట్ రెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు వెంకన్న, రంగ స్వామి, దొంతరబోయిన భాస్కర్, ఉగ్గె నరేష్,మొలుగు ఉపేందర్, లోడి మల్లికార్జున్,చిత్తర్ల అనిల్, తవిటి రాజు,తొండల అనిల్, గడ్డం హరీష్, రాచమల్ల ప్రసాద్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ నిర్వహించిన
# గొల్లపెల్లి పోలీసులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 11 సెప్టెంబర్ మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల పోలీసులు గురువారం గొల్లపెల్లి, రాపల్లి రోడ్డు సమీపంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిని పట్టుకుని ఫైన్ వేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.ఎన్నిసార్లు పట్టుకున్న తాగి వాహనాన్ని నడపడం మాత్రం ఆపడం లేదని పేర్కొన్నారు.అలాగే హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గొల్లపెల్లి మండల కేంద్రంలోని రాపల్లి వివిధ గ్రామాలకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపితే తగిన చర్యలు తీసుకుంటామని గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, తెలిపారు ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుల్ శ్రీనివాస్, పాల్గొన్నారు.





# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో భారీగా గంజాయి పట్టివేత...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 11 హైదరాబాద్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జి ఆర్ పి ఆర్ పి ఎఫ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్లాట్ ఫామ్ పై రైలు కోసం ఎదురుచూస్తున్న చంద్రప్రకాష్ జమీల ఖాతున్ అక్రమంగా రవాణా చేస్తున్న 8.47 లక్షల విలువచేసే 16.95 కిలోల డ్రై గంజాయిని పోలీసులు వారి నుండి స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో మరో ప్రధాన నిందితుడు ఫరాన్ ఖాన్ పరారీ లో ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నట్లు ఇన్స్ స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ మీడియాకు తెలిపారు.



## యూరియా కోసం వచ్చిన రైతులతో మమేకమై పనిచేస్తున్న ఇబ్రహీంపట్నం సీఐ,

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ కోపరేటివ్ బ్యాంకు దగ్గరకు యూరియా కోసం వచ్చిన చుట్టుపక్కల రైతులు క్యూ లైన్ లో నిలబడగా ఆ రైతులతో ముచ్చటిస్తూ తాను కూడా ఒక రైతు బిడ్డనే అని మాట్లాడుతూ వారికి వాటర్ బాటిల్ పంపిణీ చేసిన ఇబ్రహీంపట్నం సిఐ మహేందర్ రెడ్డి,వారితో కలిసి టీ తాగి, ఒక రైతుల మారి వారి సాధక బాధకాలు తెలుసుకొని ముచ్చటించారు. వారితో పాటు ఇబ్రహీంపట్నం ఎస్సై సూర్య తేజ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బూడిదనంద రెడ్డి జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఘనంగా బూడిద నంద రెడ్డి (బి ఎన్ ఆర్) జన్మదిన వేడుకలను హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ పాల్గొని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నరాల వెంకటేష్ల మాట్లాడుతూప్రజలకు బిఎన్ఆర్ ఫౌండేషన్ తరపు నుంచి ఎన్నో సేవలు అందిస్తూ, ఎవరికి ఏ ఆపద వచ్చిన దగ్గర ఉండి వారి సమస్యలను తీర్చటంలో, ప్రతిక్షణం ముందుంటాడని హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ తెలియజేశారు. ఇలాంటివారు నూటికి ఒక్కరు ఉంటారు అనే విధంగా వారి తమ్ముడు రామ్ రెడ్డి కూడా అదే బాటలో ప్రజల సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాడు. అన్నదమ్ముల సేవలను మండలంలోని కొన్ని గ్రామాలకు చెందిన ప్రజలకు ఇప్పటికి ముందుండి చేపడుతున్నారు. బి.ఎన్.ఆర్ బి.ఆర్.ఆర్ అంటే చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు వారి గుండెలో స్థాన సంపాదించుకున్న వ్యక్తులని హ్యూమన్ రైట్స్ కమిషన్ నరాల వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరగూడ మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, బోసు పల్లిచంద్రశేఖర్, మడుపు గోపాల్, ఎల్లపల్లి శ్రీరామ్, బోసు పల్లి మోహన్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాలయాపన చేయకుండా జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు



సెప్టెంబర్11మన సాక్షి గొంతుకహైదరాబాద్ అమీర్పేట్ లో ఆదిత్య పార్క్ హోటల్లో నిర్వహించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసారావు ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు హాజరయ్యారు,వారిని సాదరంగా ఆహ్వానించి చాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం,సందర్భాన్ని ఉద్దేశించి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు కోర్టు స్టే ఎత్తివేసి ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి,అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు,అక్కడక్కడ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు,చిన్న పత్రికలు, యూట్యూబ్ చానల్స్,కేబుల్ చానల్స్ అని చిన్న చూపు చూస్తూ,అవహేళన చేయడం సమంజసం కాదని అన్నారు, ఫోర్త్ పిల్లర్ గా చెప్పుకునే మీడియా వాళ్లను,నిజాలు నిర్భయంగా రాసే జర్నలిస్టులకు బెదిరింపు చర్యలకు పాలు పడడం సరి కాదు అన్నారు,పత్రికా స్వేచ్ఛను తొక్కేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా మా కలం తోటే బుద్ధి చెబుతామని అన్నారు,అణచివేతకు గురవుతున్న ప్రతి జర్నలిస్టుకు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,ఆత్మకూర్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు,తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్,జిల్లా అధికార ప్రతినిధులు ఎండి రషీద్,సుక్క అశోక్,బీబీనగర్ మండల అధ్యక్షులు అనిల్ తదితరులు పాల్గొన్నారు,

# యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా చేసిన సేవలు చిరస్మరణీయం

## కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన సెవెళ్ల మహేందర్



హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మన సాక్షి గొంతుక) : తెలంగాణ రాష్ట్ర యువమోర్చా అధ్యక్షునిగా తక్కువ కాలంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ తెలిపారు. ఈ బాధ్యతలో భాగంగా తనతోపాటు ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న యువమోర్చా కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ%ో% "నాపై నమ్మకంతో రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించిన నాడు తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రివర్యుడు కిషన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే నాకు అండగా నిలిచిన ఆరెస్సెస్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ బీజేపీ, యువమోర్చా నాయకులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అన్నారు.ఇంకా ఆయన మాట్లాడుతూ%ో% "రాష్ట్ర అధ్యక్షునిగా నాకు సహకరించిన రాంచందర్ రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కార్యవర్గానికి నా శుభాకాంక్షలు. అందరం కలిసికట్టుగా రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా కృషి చేయాలి. విజయమే మనదై తీరుతుంది. ప్రజల అభివృద్ధే మా ధ్యేయం. జైహింద్%ో% జై భారత్%ో%" అని పేర్కొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమ పథకాలతో ప్రజల్లో ప్రజాదరణ పొందుతుందని, ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న యూరియా సరఫరా విషయంలో మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించే పనిగా పెట్టుకుందని అన్నారు. ప్రభుత్వాలను కూలదోచే పని బిజెపి సిద్ధపడిందని, తెలంగాణలో కూడా ఏదో అలజడి సృష్టించాలన్న ఆలోచన ధోరణితో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందేలా, గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు విస్తృతంగా సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొడవ గంటి శ్రీనివాస్ రెడ్డి, గజ్జి రామకృష్ణ యాదవ్, దెంది రామ్ రెడ్డి,ముచ్చర్ల సంపత్ కుమార్, వరికుప్పల సుధాకర్ పొలమోని రామకృష్ణ, అరవింద్ నాయక్,దూస రమేష్, బందే రాజశేఖర్ రెడ్డి, మస్కు ఈశ్వర్, వెంకట్ రెడ్డి, గులాం అక్బర్ వరికుప్పల తిరుమలేష్, జయప్రకాష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలం ప్రజలతో ముఖాముఖి



మన// సాక్షి/ గొంతుక //గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం.తక్కళ్లపెల్లి గ్రామంలో రేషన్ కార్డ్స్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశానుసారం వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారు ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ %-% ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రేషన్ కార్డ్స్, 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, రైతు రుణమాఫీ రెండు లక్షలు, రెండు మండలాలకు సాగునీరు తాగునీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు,ఇందిరమ్మ ఇండ్ల పథకం వల్ల నిరుపేదలకు గృహ సౌకర్యం లభిస్తోందని, ప్రతి అర్హులైన కుటుంబానికి శాశ్వత నివాసం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మనాలి ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ, మండల పరిషత్, పోలీస్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## జియావుద్దీన్ కు విప్లవ జోహార్లు.

# నివాళులు అర్పించిన

### వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 11 (మన సాక్షి గొంతుక )జియావుద్దీన్ సార్ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నాయకుడు. సిపిఎం పార్టీ పార్టీ నిర్మాణంలో అంకుటితో దీక్ష కలిగిన కార్యకర్త ఉపాధ్యాయ రంగంలో వారి సమస్యలు పరిష్కారం కోసం యుటిఎఫ్ టీచర్స్ ఫెడరేషన్ లో కీలకపాత్ర నిర్వహించాలని ఎక్కడికి ట్రాన్ఫర్ అయిన అక్కడ ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించే వారిని విద్యార్థులతో యువకులతో కమ్యూనిస్టు కార్యకర్తలతో మంచి స్నేహ సంబంధాలు కలిగిన వ్యక్తిని జియావుద్దీన్ సార్ మరణం ప్రజా ఉద్యమాలకు వారి కుటుంబానికి తీరనిలోటుని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ అన్నారు గురువారం వారి ఇంటికి వెళ్లి వారి కుమారుడిని జావీద్ ను కలసి పారామర్శించారు. వారికి సానుభూతి తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావువు జియావుద్దీన కి నివాళులర్పించారు

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

# అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం ,కొన్నే గ్రామానికి చెందిన గడ్డల శోభ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను 5000ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం గా సామాజికవేత్త, బి ఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు.మాలాంటి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటున్న శివకుమార్ కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు . మల్ల అనిల్, చల్ల మంజరేకర్, మైల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## మహిళ నాయకురాలకు కొమ్మూరి పరామర్శ.....




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం,తమ్మడపల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా కాళ్లు ప్యాక్చర్ అయి బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి పద్మ మంజుల ని జనగామ నియోజకవర్గ డిసిసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాపరెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆరోగ్యం మంచి చూసుకోవాలని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెంటే ఉండి కాపాడుకుంటామని తెలియజేశారు. వారి వెంట జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,మాజీ ఎంపీటీసీ మసూద్ ,తమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ అధ్యక్షులు స్థానిక రాజు తదితులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామానికి చెందిన శ్రీపతి నరసయ్య 80 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ వార్త తెలుసుకున్న సామాజికవేత్త , పోతుల రాములు యాదవ్ వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బుడిగె రామచంద్రం, నీల పాపయ్య, మామిడి ఐలయ్య, కోక్కల కొండ లింగయ్య, కోక్కల కొండ సిద్దయ్య, దత్రపులాజర్, కందుకూరి గోపి, శ్రీపతి అనిల్ కుమార్ పాల్గొన్నారు.



## వేదుళ్ల చెరువు గ్రామంలో పేకాట స్థావరాలపై దాడి

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 11 (మన సాక్షి గొంతుక) టాస్క్ ఫోర్స్ ఎస్సై రఘు, కూచిపూడి జగదీష్ పేకాట స్టావురాలపై మెరుపు దాడితిరుమలాయపాలెం మండలం వెదుళ్ల చెరువు గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా ఓ నివాస గృహంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో టాస్ఫోర్స్ ఎస్సై రఘు తిరుమలయపాలెం ఎస్సై జగదీష్ తమ సిబ్బందితో మెరుపు దాడి చేసి సుమారుగా ఎనిమిది మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు వీరితోపాటు ఒక కారు మూడు ద్విచక్ర వాహనాలు 30,500 నగదును స్వాధీనం చేసుకున్నారు వీటితోపాటు మూడు బైకులు 8 సెల్ ఫోన్లు ఒక కారును, స్వాధీనం చేసుకున్నారు వీరి పేర్లు వేగినాటి వెంకట్రావు మల్లీ డి సత్తిరెడ్డి గుగులోతు విష్ణు ఎస్.కె రహీం గుగులోతు లక్ష్మ ఎస్ కే యాకూబ్ పాషా గుగులోతు గమ్య దస్తగిరి అని 8 మంది నిందితులను టాస్ఫోర్స్ ఎస్సై మరియు తిరుమలయపాలెం ఎస్సై చాకచక్యంగా వీరిని పట్టుకున్నారు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## మృతి చెందిన నాయకుడి కుటుంబానికి పరామర్శ

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఇటీవల మృతి చెందిన తమ్మడపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మూల రాజిరెడ్డి కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాపరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆ ధైర్య పడవద్దని ఎప్పుడూ అండగా ఉంటామని , మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాజు కు కొద్దీ రోజుల క్రితం ఆక్సిడెంట్ జరగగాపరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ,బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మహాత్మాచారి, దత్రపు నరేష్ ,సందేల రాము, సద్ది నర్సిరెడ్డి ,కోక్కలకొండ బాబు, ప్రకాష్ ,భాస్కర్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మేకల రాజు ,స్థానిక రాజు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు



# సీతాఫలాల వేలం పాట...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం మన్నాన్పల్లి గ్రామంలో జనగామ జిల్లా ఫారెస్ట్ అధికారి కొండల్ రెడ్డి... ఆధ్వర్యంలో నిర్వహించిన సీతాఫలాల వేలంపాట గత సంవత్సరం... 1,72,000 వేలంపాట కాగా, ఈ సంవత్సరం 3 లక్షల ముప్పై ఒక్కవేల రూపాయలకు పొన్నం కృష్ణ కాంత్ దాకిచ్చుకున్నారు. ఈ వేలం పాటలో బీట్ ఆఫీసర్ ధర్మరాజు, రమేష్, ఫారెస్ట్ సిబ్బంది, వేలంపాటదారులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత పులి మేకల కాపై దాడి



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 11 మెదక్ జిల్లా చేగుంట మండలం కరీంనగర్ గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తుంది. గురువారం సుమారు మధ్యాహ్నం 2 :30 మూడు మధ్యలో గ్రామ శివారులో మేకలు మేపుతున్న పట్నం చంద్రయ్య కుమారుడు రాజు, అనే వ్యక్తి కి చెందిన మేకల మందపై చిరుత పులి దాడి చేసింది. ఇదే క్రమంలో అక్కడే ఉన్న మేకల కాపరి రాజు చిరుతపులిని అడ్డగించడంతో తిరిగి చిరుత పులి రాజు పై దాడికి ఎక్కించింది. ఒక్కసారిగా అక్కడే ఉన్నాం మరికొంతమంది మేకల కాపర్లు చిరుతపై దాడికి వెళ్లడంతో అది రాజు పై స్వల్ప గాయాలు చేసి పారిపోయినట్లు మేకల కాపరులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు విచారణ చేపట్టారు